PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 23 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ప్రమాదంలో మహిళా ఉద్యోగాలు!: ఐక్యరాజ్యసమితి హెచ్చరిక

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా.. చాలామంది ఉద్యోగాలు కోల్పోతారని పలువురు నిపుణులు చాలా రోజుల నుంచి చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోయేవారిలో మహిళలే ఎక్కువ ఉన్నారని ఐక్యరాజ్యసమితి 'జెండర్ స్నాప్‌షాట్ 2025' నివేదికలో వెల్లడించింది. ఏఐ కారణంగా.. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 28 శాతం మహిళలు ఉద్యోగాలు కోల్పోతారు. ఈ ప్రమాదంలో పడే పురుష ఉద్యోగులు 21 శాతం మాత్రమే అని ఐక్యరాజ్యసమితి నివేదించింది. ఐక్యరాజ్యసమితి 'జెండర్ స్నాప్‌షాట్ 2025' నివేదిక.. ప్రస్తుత అసమానతలను కూడా హైలైట్ చేసింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# అక్టోబరులోపు అడ్డంకులు అధిగమించాలి



- ఎన్‌హెచ్ ప్రాజెక్టుల్లో భూసేకరణ, పరిహారంలో జాప్యం తగదు
- అటవీ అనుమతులపై కేంద్ర మంత్రులతో మాట్లాడతా
- ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం వరకు ఎలైన్‌మెంట్ ఖరారు చేయాలి
- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్

రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తుతున్న అడ్డంకులను అక్టోబరులోగా అధిగమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రోడ్లకు అవసరమైన భూసేకరణ, పరిహారం పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందని కలెక్టర్లను ప్రశ్నించారు. ఈ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు. అటవీ అనుమతుల విషయంలో అవసరమైతే కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో మాట్లాడతానని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఎన్‌హెచ్‌ఏఐ, మోర్త్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులతో సీఎం అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణ, అటవీ అనుమతులు, విద్యుత్ యుటిలిటీ ఛార్జీల సమస్యలు అడ్డంకిగా మారాయని ఎన్‌హెచ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన అప్పటికప్పుడే జిల్లా - మిగతా 2లో



## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

- జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ప్రధాని మోదీ లేఖ
- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైంది
- "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి
- రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.
- ఈశాన్య రాష్ట్రాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: మోదీ
- ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు అలవాటు

3

## వస్త్రం.. వ్యర్థం కారాదు



3

- దేశంలో ఏటా 7,800 కిలో టన్నుల వ్యర్థాలు
- భారతీయుల తలసరి వస్త్ర వ్యర్థాలు 5 కిలోలు
- రీసైక్లింగ్, పునర్వినియోగం వాటా చాలా తక్కువ
- వృథా అరికడితేనే కాలుష్య నియంత్రణ సాధ్యం



## దక్కన్ సిమెంట్స్‌లో కార్మికుల ఆందోళన.. ఉద్రిక్తత

- పోలీసులపై దాడి.. వాహనం అద్దాల ధ్వంసం
- మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి సాయం చేయాలని డిమాండ్.. పోలీసుపై కర్రలతో దాడి

2

## మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

- మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం
- ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుంది
- సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది
- రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది.



3





## మావోయిస్టులకు ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌గఢ్ అబూజ్‌మడ్ అడవుల్లో ఎన్‌కౌంటర్
- ఒకేరోజు ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యుల మృతి
- మృతుల్లో కడారి సత్యనారాయణరెడ్డి, కట్టా రామచంద్రారెడ్డి
- ఈ ఏడాది కేంద్ర కమిటీ సభ్యులు తొమ్మిది మంది హతం

2

# జల దిగ్బంధం... ట్రాఫిక్ చక్రబంధం

- హైదరాబాద్‌పై వరుణ ప్రతాపం
- సాయంత్రం 4 నుంచి రాత్రి 10 వరకు జడివాన
- చెరువుల్లా మారిన రోడ్లు.. పలుచోట్ల కొట్టుకుపోయిన టూవీలర్లు
- గంటలకొద్దీ కి.మీ. మేర స్తంభించిన ట్రాఫిక్.. సీఎం కాన్వాయ్‌కూ తప్పని ట్రా'ఫికర్'
- సచివాలయం నుంచి జూబ్లీహిల్స్ వరకు కాన్వాయ్‌లో 13 నిమిషాల ప్రయాణానికి గంటంపావు సమయం



హైదరాబాద్

భాగ్యనగరాన్ని వరుణుడు బెంబేలెత్తించాడు. హోరు వానతో నగరాన్ని అతలాకుతలం చేశాడు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఉరుములు మెరుపులతో మొదలైన మేఘగర్జన రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని బస్తీలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వరద ఉధృతికి రహదారుల పక్కన నిలిపిన వాహనాలు కొట్టుకుపోయాయి. ఓపెన్ నాలాలు, మ్యాన్‌హోల్స్ పొంగిపోర్లాయి. ఫలితంగా రోడ్లన్నీ చెరువులను తలపించడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. గంటలకొద్దీ, కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. - మిగతా 2లో



## రష్యా 'ఎస్-400'.. వచ్చే ఏడాదికి డెలివరీ పూర్తి!

- "భారత్‌కు అయిదు ఎస్-400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను సరఫరా చేసే ఒప్పందాన్ని రష్యా 2026లో పూర్తి
- ఈ సంఖ్యపై భారత్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది
- రష్యా నుంచి ఎస్-400 కొనుగోలుపై అగ్రరాజ్యం నుంచి ఒత్తిడి ఎదురైనా భారత్ వెనకడుగేయలేదు.
- రక్షణ వర్గాలను ఉటంకిస్తూ రష్యన్ మీడియాలో ఈమేరకు కథనం

3

# రెండు విప్లవ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

**సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ (ఎన్డీఆర్)**





**గట్టుప్పల్, ప్రభాతసూర్య ఆగస్టు 29 :** సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ (ఎన్డీఆర్) పార్టీల విలీన సభ సెప్టెంబర్ 24, 2025న మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో జరగనుంది. ఈ విలీన సభకు విజయవంతం చేయాలని గట్టుప్పల్ మండల పార్టీ నాయకులు మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఇంతకు ముందు ఆగస్టు 29, సెప్టెంబర్ 7, 8 తేదీలలో రెండు విడతలుగా రాష్ట్ర స్థాయి సమావేశాలు జరిగాయి. చర్చల అనంతరం కార్యక్రమ పంద విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చి రెండు పార్టీల విలీనం జరుగుతున్నట్లు ఇప్పటికే ప్రకటనలు వెలువడ్డాయి. దాని భాగంగానే బయ్యారంలో జరిగే సభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం జరుగుతోంది. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని, బిజెపి ప్రభుత్వం ఆదివాసి ప్రాంతాల్లోని ఖనిజ సంపదను అదానీ, అంబానీలకు, విదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తోందని మండల నాయకులు విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులపై మిలిటరీని దింపి దమనకాండ కొనసాగిస్తున్నారని, బూటకపు ఎన్‌కౌంటర్ల పేరిట ఇప్పటివరకు 600 మందికి పైగా అత్యాక్రమణలు జరిగాయని తెలిపారు. మావోయిస్టులు కోరినట్లుగా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని, దేశంలో శాంతి నెలకొల్పే చర్యలు తీసుకోవాలని మండల పార్టీ నాయకత్వం డిమాండ్ చేసింది. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట మార్గంలో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 24, 2025న జరిగే విలీన సభను విజయవంతం చేయాలని మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వల్లూరి మల్లేష్, వరికుప్పల వెంకటేశం, మాదిగ పుల్లయ్య, బాలన్ యాదయ్య, పెద్దగాని బిక్షం, మాడుగుల సత్తయ్య, మాడుగుల రామచంద్రం, మాడుగుల దాసు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలంలో కలకలం

**అప్పులు తీర్చలేక పోతున్నాను అంటూ తండ్రితో పలుమార్లు తన బాధను తెలిపిన యువకుడు**

**క్షణికావేశానికి గురై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరంగా ఉందన్న అతని మిత్రులు**







**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని తుజాల్పూర్ గ్రామంలో ఓ యువకుడు తన సొంత పొలంలో కోళ్లఫారంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. అసలు విషయానికి వస్తే శివప్రసాద్(22) అనే యువకుడు గత రెండు సంవత్సరాల క్రితం మూడు లక్షల 15 వేల రూపాయలు అప్పుచేసి డీజే సౌండ్ కొన్నాడని అతని తండ్రి పోలీసుల ఫిర్యాదులో తెలిపారు. అతను చేసిన అప్పును ఎలా తీర్చాలో తెలియక పలుమార్లు తన తండ్రితో తన బాధను వెలిబుచ్చుకున్నాడు. అదే విషయంలో మనస్థాపం చెంది ఆదివారం రోజున 8గంటల ప్రాంతంలో శివ ప్రసాద్ వారి పొలం వద్దనున్న పౌల్ట్రీ ఫామ్ వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి వెళ్లి ఎంతకు తిరిగి రాకపోయేసరికి శివప్రసాద్ తండ్రి రమేష్ అతని ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా ఎంతకు ఫోను లిఫ్ట్ చేయకపోవడంతో కుటుంబ సభ్యులు రాత్రి 8 గంటల ప్రాంతంలో కోళ్ల ఫారం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే కోళ్ల ఫారం రేకులకు తాడుకు వేలాడుతూ కనిపించాడని తెలిపారు. వెంటనే చుట్టుపక్కల వారికి ఫోన్ చేసి పిలిచి శివప్రసాద్ ను క్రిందకు దించి చూడగా అప్పటికే అతను మృతి చెంది ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించారు. శివప్రసాద్ మృతితో గ్రామంలో విషాదశయాలు అలుముకున్నాయి. శివప్రసాద్ తండ్రి రమేష్ ఫిర్యాదుతో పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పజెప్పారు నర్సాపూర్ పోలీసులు అనంతరం శివప్రసాద్ స్నేహితులు బంధువులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు తరలివచ్చి నర్సాపూర్ నుండి తుజల్పూర్ వరకు మృతదేహంతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# వేతనాలు అందక పస్తులు ఉంటున్న సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులు

**శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్ కార్మికులు**

**పట్టించుకోని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్**

**ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులు**

**హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హాస్పిటల్ ముందు ధర్నా**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22:** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందక వస్తువులు ఉంటున్నారు. గత కొంతకాలంగా కాంట్రాక్టు కార్మికులు తమ వేతనాల కోసం అనేకమార్లు ఆసుపత్రి సుపెండెంట్ తో తెలుపగా తమ సమస్యలు పరిష్కరించడం లేదంటూ వారు వాపోయారు. ఈ విషయాన్ని పురస్కరించుకొని సిఐటి యూనియన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి లో పనిచేస్తున్న కాంట్రా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ప్రభుత్వ హాస్పిటల్స్ మరియు కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్ శానిటేషన్ స్వీపర్ సెక్యూరిటీ గాడ్స్ సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆయన అన్నారు. వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్ మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రి, కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్సు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. 2021 వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ, 15600 వీరికి ఇవ్వాలి. కానీ రూ, 11000 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన 4600 రూపాయలలో 3600 పిఎఫ్ ఈఎస్ఐ వాటాలు కార్మికుల జీతం లోనే కట్ చేస్తున్నారు. మరో 1000 రూపాయలు కాంట్రాక్టర్లు తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే వీరికి పూర్తి జీతం ఇప్పించడంతోపాటు కనీస వేతనం రూపాయలు 26000 అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆసుపత్రి లో మూడు నుంచి నాలుగు మాసాల పాటు వేతనాల బకాయిలు ఉన్నాయని, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. తెలుగులో రాష్ట్రాల్లో పెద్ద పండుగలైన బతుకమ్మ దసరా పండుగలు వస్తున్నాయని, వీరి కుటుంబాలు గడవాలంటే తక్షణమే పెండింగ్ లొ ఉన్న జీతాలు ఇవ్వాలని ఆయన జీతాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ మూడు మాసాల వరకు జీతాలు చెల్లించాలని ఒప్పందం ఉందని ఆయన తెలిపారు. ఒకవేళ కాంట్రాక్టర్లు మూడు నెలల జీతాలు చెల్లించని పక్షాన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఇదిలా ఉంటే కార్మికులకు యూనిఫామ్, షూ బెల్ట్ తదితర వాటి కోసం రూపాయలు 2000 వరకు కాంట్రాక్టర్లు జీతంలో కట్ చేసుకుంటున్నారని, ఇలాంటి పద్ధతి సరైనది కాదని ఆయన తెలిపారు. కార్మికులకు ప్రభుత్వమే బూట్లు, డ్రెస్సులు, టైలు సప్లై చేయాలని అన్నారు . చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెంట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలి. నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ లీవులు ఇవ్వాలి. చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలి. అమలు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి ప్రభుత్వం పై పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి శోభ రమాదేవి సదానందం సునీత భాగ్యలక్ష్మి నాగరాజు మల్లేశం వీరేశం తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం నూతన కమిటీ నియామకం కోసం కసరత్తు..

**మాదాపూర్ ప్రభాత సూర్య :**మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆదిత్య నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కృష్ణ కాలనీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. డివిజన్ పరిధిలో ని వివిధ విభాగాల్లో కమిటీలు వేయటానికి నాయకుల నుండి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. వారి అభిప్రాయాలు, సలహాలు మేరకు కమిటీలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి ముదిరాజ్, లక్ష్మణ్, వెంకటేశ్వర రావు, బాబూమియా, మియాన్,ఇమ్రాన్, సలీమ్, గౌస్, రావూఫ్, సయ్యాద్ ఇమ్రాన్, మోయిన్, రామకృష్ణ, నరసింహ, సుధాకర్, చిన్నా, అర్వింద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్లో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జి హెచ్ ఎం సి కార్పొరేటర్లు డివిజన్,సీనియర్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుని పార్టీ పూర్వవైభవం కోసం కృషి చేస్తాం అని తెలిపారు.



## గట్టుప్పల్ మండల కేంద్రంలో త్రిబుల్ ఆర్ బాధిత రైతుల ఆందోళన




**గట్టుప్పల్, ప్రభాతసూర్య సెప్టెంబర్ 22 :** గట్టుప్పల్ మండల కేంద్రంలోని త్రిబుల్ ఆర్ రైతులకు అండగా సిపిఎం నాయకులు నిలబడ్డారు. "త్రిబుల్ ఆర్ వద్దు మా భూములు మాకు కావాలి" అనే నినాదాలతో ఈరోజు రైతులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, ముసుకు బుచ్చిరెడ్డి తదితరులు హాజరయ్యారు. రైతుల హక్కుల కోసం సిపిఎం తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. త్రిబుల్ ఆర్ ప్రాజెక్ట్ కారణంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులు మోదుగు సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బండారి అంజయ్య, అల్వాల్ రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమగాని శ్రీరాములు, వర్గాల యాదగిరి, గుమ్మికొండ యాదిరెడ్డి, దుబ్బాక బజార్ బరిగల బిక్షం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :**సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డి.ఆర్.ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన తూరక కాశ నాయకులు

**- తురక కాశాలను గుర్తించి, అసెంబ్లీలో గళం విప్పండి**

**- రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్**

**- మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కి వినతి**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22( ప్రభాత సూర్య):** తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ సోమవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ముస్లిం మైనార్టీ వర్గంలోనీ అతి పేదరికంలో జీవిస్తున్న తురక కాశలను గుర్తించి, వారి బతుకుల్లో వెలుగులు నింపాలని, తూరక కాశల గురించి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు కోసం అసెంబ్లీలో గళం విప్పాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మౌలాన తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 22. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆట పాటలతో అలరించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్.జి. శ్రీనివాస్ మాట్లాడుతూ....బతుకమ్మ అనేది మన సంస్కృతిలో అంతర్భాగం అని,విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుతూ వాటిని బావితరానికి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీప్తిశ్రీనగర్ లో వ్యర్థాలను తొలగించి, కాలనీ రోడ్డులను పరిశుభ్రంగా ఉంచండి..

**జిహెచ్ఎంసి అధికారులను కోరిన కాలనీవాసులు**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : దీప్తిశ్రీనగర్** కాలనీలో పార్క్ రోడ్డు లో ప్రతి అదివారం, కూరగాయల మార్కెట్ జరుగుతుంది కూరగాయల మార్కెట్ నిర్వహించిన తర్వాత కూరగాయల అమ్మేవారు మిగిలిన, కుళ్ళి పోయిన కూరగాయలను, వ్యర్థాలను అలాగే రోడ్డుపైన ఇష్టం వచ్చినట్టు పడే సివెళ్తారు తర్వాత జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు కూరగాయల వ్యర్థాలను తొలగించడం లేదు,ఈ విధంగా ఆ వ్యర్థాలు కుళ్ళిపోయి కాలనీవాసులకు రోడ్డుపైన నడిచే పాదాచారులకు వ్యర్థాల వల్ల వచ్చిన దుర్వాసన పీల్చుకోవడం వల్ల కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. అలాగే ఆ రోడ్డుపై మార్కెట్ నిర్వహించడం వల్ల ఇప్పుడు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా మారింది. వాతావరణ కాలుష్యం, తో పదార్థాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు. ఈ నేపథ్యంలో ప్రజలు కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కాలనీవాసులు కోరడం జరిగింది.

# బీవీఆర్ఐటీ తో జపాన్ దేశం లోని సాగ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక అవగాహన ఒప్పందం

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 : నర్సాపూర్ లోని బీ వీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జపాన్ దేశం లోని ప్రముఖ సాగ విశ్వవిద్యాలయం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నదని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే తెలిపారు. ఈ కార్యక్రమానికి సాగా యూనివర్సిటీ, జపాన్ నుండి ప్రొఫెసర్ డా. యుకియో నాగనో, డాక్టర్ అకిహిరో సుజుకి డీన్, స్కూల్ అఫ్ అగ్రికల్చర్, జపాన్ దేశం నుండి వచ్చి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు తమ జపాన్ దేశం వచ్చి ఇంటర్న్షిప్స్ విద్య ఉపాధి అవకాశాలు పొందేందుకు జపాన్ఒక మంచి స్థానమని స్టూడెంట్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందేటందుకు జపాన్ ఒక మంచి అవకాశంకల్పిస్తుందని తెలిపారు . పవర్, ఇంధన రంగాలు, వ్యవసాయం, ప్లాంట్ టెక్నాలజీ, ఐటి రంగం, పర్యావరణం , మేనేజిమెంట్ సైన్సెస్, బయో ఇన్ఫర్మాటిక్స్ డేటా సైన్సెస్ బయో సైన్సెస్ మరియు టెక్నాలజీ ఆవిష్కరణలు విద్య పరిశోధన, మానవ అభివృద్ధిపై అధిక నైపుణ్యం కలిగిన విద్యా మరియు మానవ వనరుల సంస్థ భాగస్వాములు తమకు చాల ముఖ్యామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ కె.వి. రాజు మాట్లాడుతూ తమ విద్య సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ఎక్కడ మెరుగుగా ఉంటాయో గుర్తించి అటువంటి మంచి



అవకాశాలు కల్పించటమే తమ ప్రధాన కర్తవ్యం అని అందుకు అవసరమైన విదేశీ విశ్వవిద్యాలయాలు తమ కళాశాలకు వస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు మంచి ఉజ్వల మైన భవిషత్తుకు బాటలు వేసేందుకు తమ విద్య సంస్థ కృషి నిరంతరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జపాన్ దేశ సాగ విశ్వవిద్యాలయ ప్రతినిధులు డాక్టర్ అకిహిరో సుజుకి డీన్, స్కూల్ అఫ్ అగ్రికల్చర్, జపాన్ మరియు శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ కె వి విష్ణురాజు ఇద్దరు అవగాహనా ఒప్పందలపై సంతకాలు చేశారు. అవగాహనా పత్రాలు మార్చుకోవటం జరిగిన అనంతరం విద్యార్థిని విద్యార్థుల కు ఈ వేదికపై బహుమతి ప్రదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ లాంగ్వేజెస్ సెంటర్ ను చైర్మన్ మరియు వైస్ చైర్మన్, సాగా యూనివర్సిటీ నుండి విచ్చేసిన డా. అకిహిరో సుజుకి మరియు డా. యుకియో నాగానో సమక్షంలో ప్రారంభించారు. ఈ కేంద్రం విద్యార్థులకు అంతర్జాతీయ విదేశీ భాషా నైపుణ్యాలను అందించి, ఉన్నత విద్య, పరిశోధన, విదేశీ వృత్తి



అవకాశాలకు దారి చూపడం లక్ష్యంగా విద్యార్థులకు సహాయ పడుతుందని అందుకోసమే ఈ ఫారిన్ లాంగ్వేజ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ శాస్త్రీయ నృత్యం, జపాన్ సంప్రదాయ నృత్యం, హృద్యమైన జపనీస్ పాటలు కలిపి భారత్-జపాన్ సంస్కృతుల సమన్వయాన్ని అద్భుతంగా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ , డాక్టర్ ఏ రమేష్, వైపర్ ప్రిన్సిపాల్ పరుచూరి సతీష్ చంద్ర, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ డీన్ ఆర్ డీ డా. రాజు ఏడ్ల, రవి కిరణ్ , ఇండస్ట్రియల్ రిలేషన్స్, జిసాక్ నుంచి కె. ప్రణీత మరియు జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు , .సురేష్, ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై శాఖ అధికారులతో మంత్రి సమీక్ష .

బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశం .

బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం.

రెవిన్యూ , , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు ఆదేశం .



ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 : సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై శాఖ అధికారులతో మంత్రి చర్చించారు . ఈ సమీక్ష లో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి వెల్లడించారు . రెవిన్యూ ,, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు దిశా నిర్దేశం చేశారు . భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా .అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జోగిపేట-అజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెదక్ జిల్లాలోని చిలిపిచెడ్, మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని అందోల్, హత్నూర మండలాల ప్రజలు జోగిపేటకు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ మార్గంలో బ్రిడ్జితో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇందుకు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు . మత్తకేసారం రోడ్డు నిర్మాణం పనులు, కుసులూరుబిగార్లపల్లి రహదారి నిర్మాణం పనుల పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు . పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు .ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ ఈ వసంత్ నాయక్ , ఏ నర్సింహులు , డి ఈ రవీందర్ , ఏ ఈ ఈ శశాంక్ , రెవిన్యూ అధికారులు ,పాల్గొన్నారు .

## దశదిన కార్యక్రమానికి హాజరైన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు-

చలమల్ల కృష్ణారెడ్డి.



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22( ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ మాతృమూర్తి బిట్టు అండాలు దశదిన కర్మలో పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించిన... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగచారి, రాస మల్ల యాదయ్య, చెక్క నరసింహ, చిలువేరు నరసింహ,మినుగు గోపాలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రతి మహిళా ప్రత్యేక వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. ప్రత్యేకించి, తెలంగాణ, ఆంధ్ర అనే భేదభావం లేకుండా, ఇది అందరి పండుగ అనే విధంగా ఆటపాటలతో బతుకమ్మ తొలి రోజును ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకుంటూ, తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐక్యం, సంపద నింపాలని నీలిమ హైట్స్ నివాసితులు ఘనంగా కోరుకున్నారు.



## నార్సింగిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్ : సూర్య ప్రతినిధి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలుస్తుందని ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింట్లో ఘనంగా జరుపుకుంటారని ఆమె తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు గౌరీ దేవిని పూజిస్తారని మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని అన్నారు. స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళలందరూ ఒక్క చోట చేరుకోని రంగు రంగుల పూలతో బతుమక్మను పేర్చి తీసుకువచ్చారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆటలు ఆడుతూ సందడి చేశారు.

# శిల్పారామం లో బతుకమ్మ, మరియు దసరా ఉత్సవాలు





మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో నవరాత్రి, బతుకమ్మ, మరియు దసరా ఉత్సవాలు మరియు సారీస్ అఫ్ ఇండియా మేళాను నిర్వహిస్తున్నారు. పోచంపల్లి, నారాయణపేట, గద్వాల్, ఉప్పాడ, పటోళ్ల, కోట, తస్సార్, జాంధానీ, భాగల్పూరి, ఉప్పాడ, మొదలైన రకాల చీరలు మహిళలకోసం ఏర్పాటుచేశారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి ఆడుకున్నారు. ఈరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లలిత పాటలు, మరియు లలిత నవరూపిణి నృత్య రూపకం ఏర్పాటు చేసారు. శ్రీమతి చంద్రబాల మరియు శ్రీమతి ఫణిబాల శిష్య బృందం "అంబ కృతులను " ఆలపించారు. మ్రిదంగం పై శ్రీ వెంకటేష్ సహకరించారు. శ్రీమతి సుందరి రవిచంద్ర శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో "దేవి నవరూపిణి " నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. నివేదిత, వైష్ణవి, వరుని, హంసిని, కావ్య, భార్గవి శ్రేయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి ప్రసాదం ను అందించిన ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,కేవీ రావు, రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని డా. బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ స్టేట్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అత్యంత భక్తి , మర్యాద పూర్వకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం వెంకటేశ్వర స్వామివారి దివ్య ఫోటోను కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ లు కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య పోదుపు సంఘం చైర్మన్‌గా డాక్టర్ అనంతంగుప్తా



గండిపేట్ : సూర్య ప్రతినిధి కాటేదాన్ శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహయ సహకార పొదుపు సంఘం చైర్మన్‌గా డాక్టర్ అనంతంగుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ సోమా శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ చేదం వెంకటరమణగుప్తా, కోశాధికారి బచ్చు అంజయ్యగుప్తాలతో పాటు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి భద్రయ్యగుప్తా, సంఘం మాజీ అథధ్యక్షులు రంగాప్రభాకర్‌గుప్తా, ఉరే శ్రీనివాస్‌గుప్తా, అర్థం లక్ష్మయ్యగుప్తా, వీరబొమ్మ సురేష్‌గుప్తా, సిరంగి బుచ్చయ్యగుప్తా, కుంచకూరి పుల్లయ్యగుప్తా, డైరెక్టర్స్ సోమ అశోక్‌గుప్తా, గంగోలి వెంకటేష్, చెవ్వ వెంకటకష్ణ, పానుగంటి శేఖర్‌గుప్తా, ఉప్పల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులు






చౌటుప్పల్.సెప్టెంబర్ 22. ప్రభాత సూర్య: శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి మొదటి రోజు పూజా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత విగ్రహ దాతలు మాజీ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొని కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మాజీ దేవాలయ ధర్మకర్త ఉప్పల కృష్ణ దంపతులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు రాఘవరెడ్డి, బుడిగే బాలకృష్ణ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, చింతల తిరుమలరెడ్డి, బత్తుల విప్లవకుమార్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, వర్కాల రాము గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలం, ఆవుల యేసు , ఉప్పల కేదార్నాథ్ దీపిక దంపతులు, బొబ్బిల కాలేశ్వరం, బొబ్బిళ్ళ రాజేందర్, ఓరుగంటి రాజేందర్ ,మహేందర్, బొబ్బిలి సుభాష్, జక్కర్తి శేఖర్, రాజపేట అశోక్ గౌడ్, మార సంగమేశ్వర్, పోలో శ్రీలత, సింగిరెడ్డి రజిత, మామిడి వెంకటమ్మ, దేవాలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

-బుద్వేల్ రైల్వే స్టేషన్ లో ఆధ్యాత్మిక వాతావరణం



గండిపేట్ : సూర్య ప్రతినిధి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలత్రీపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు.ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అకారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. 11 రోజులు ఆధ్యాత్మిక వాతావరణం...నవరాత్రి ఉత్సవాలలో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, శ్లోకాలు జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రాల్లో బతుకమ్మ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తి, ఆనందం, ఆధ్యాత్మికతతో కమ్యూనిటీ భవనం పరిసరాలు సందడిగా మారనుంది.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 22. ప్రభాత సూర్య:** సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం గాంధీ పార్క్ పరిధిలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ మన్మధ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90 పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్షణికావేశలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం పెరిగిన తర్వాత మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆలోచన విధానాలలో మార్పు చేసుకుని దురాగతాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వాటిని కట్టడి చట్టాల ద్వారానే కాక మనుషుల ఆలోచనలలో కూడా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అజయ్ భార్గవ్, నర్సిరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సిల్వేరు ధనలక్ష్మి,



ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి,భాగ్యలక్ష్మి, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజు, బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, రాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో సీనియర్ నాయకుల సమావేశంలో కేటీఆర్ ను కలసిన మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** తెలంగాణ భవన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను జీ ఎచ్ ఎమ్ సీ కార్పొరేటర్లు మరియు డివిజన్,సీనియర్ నాయకుల తో సమావేశంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్.

## దండు మల్కాపురంలో దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



**చౌటుప్పల్. సెప్టెంబర్ 22. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం,దండు మల్కాపూర్ గ్రామ బస్టాండ్ ఆవరణలో శ్రీ శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారి పూజా కార్యక్రమాలు పండితులు పెద్ది ప్రభాకర్ శర్మ, శ్రీధర్ శర్మ లచే సోమవారం ఘనంగా నిర్వహించారు. పెళ్లిరోజు అమ్మవారు బాలాత్రిపురసుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. యువకులు అమ్మవారి దీక్ష తీసుకొని పూజ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్, భారత సురేందర్ రెడ్డి,చింతల మల్లేష్ యాదవ్, ఏర్పుల ప్రసాద్, గుర్రం పోచయ్య, చిట్టంపల్లి లింగస్వామి భారత రవిందర్ రెడ్డి, రాచర్ల ఈశ్వర్, దౌడి లింగస్వామి, ముదిగొండ మహేష్, చందుపట్ల సాయి, నేత, పక్కిరు వంశీదర్ రెడ్డి, రామస్వామి యెశ్వంత్ రెడ్డి, వెంకిరాల శివ, కలగోని వేంకటేష్, ఎల్లంకి శివ,మహాంకళి పృథ్వి, బుర్ర శ్రీకాంత్, బోయిన లింగస్వామి, ఈద్దుల శంకర్, రవితేజ, అనిల్, సాయి, విక్కీ, వినయ్, భాస్కర్, రామ్, లక్ష్మణ్, అభి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీలో చేరికలు



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో 15 కుటుంబాలు తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు బట్టు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు సమక్షంలో తెలంగాణ జన సమితి పార్టీలో చేరినారు. వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ సభ్యత్వం అందజేశారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వం పట్ల ఆకర్షితులై ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరాలంటే కోదండరాం నాయకత్వాన్ని బలోపేతం చేయాలని గ్రామాల్లో పార్టీ సభ్యత్వాలు పూర్తిచేసి కార్యకర్తలను చేర్పించి పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేస్తామన్నారు మండలఅడహాక్ కమిటీ కన్వీనర్ గా పెరికిపల్లి ఎల్లయ్య కో-కన్వీనర్ గా యంద్రతి కొండలరావుని నియమించారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిపై కుట్రలు తప్పుడు కథనాలను బట్టబయలు చేస్తాం

సిబిసిఐడి విచారణ జరపాలని డిమాండ్

బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు పోలె విష్ణు

**హైదరాబాద్, ప్రభాత సూర్య సెప్టెంబర్ 22** దళిత ప్రధానోపాధ్యాయులపై కుట్రలు పన్నుతూ, వారిని కించపరిచేలా తప్పుడు కథనాలు రాస్తున్న కొన్ని పత్రికలను తప్పుపట్టారు బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు, బహుజన అడ్వకేట్స్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్ట్ న్యాయవాది పోలె విష్ణు. ఈ నేపథ్యంలో సిబిసిఐడి ద్వారా డైట్ కళాశాల యాజమాన్యం పై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. "దళిత ఉపాధ్యాయులపై పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం వచ్చింది. కొందరు అగ్రవర్ణ శక్తులు పత్రికల ద్వారా విష ప్రచారం చేస్తూ, నిజాయితీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పరువును బజారులో విసిరేస్తున్నారు. విద్యా వ్యవస్థను బలహీనపరిచే ఈ చర్యలను కఠినంగా ఎదుర్కోవాలి" అని ఆయన పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా పరిధిలోని డైట్ కళాశాల యాజమాన్యం దళిత ప్రధానోపాధ్యాయుడిపై కక్ష సాధింపు ధోరణితో తప్పుడు కథనాలు అల్లిస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగం గొప్పదనం, అంబేద్కర్ ఆలోచనలు, విద్యార్థుల క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు ఆయనను లక్ష్యంగా చేసుకున్నారని పోలె విష్ణు తెలిపారు. "కొన్ని పత్రికలు పోలీస్, విద్యాశాఖ, కోర్టుల్లా వ్యవహరిస్తూ ప్రధానోపాధ్యాయులను మానసికంగా, సామాజికంగా



వేధిస్తున్నాయి. దళిత ఉపాధ్యాయులపై అవాస్తవాలు సృష్టించి వారి కుటుంబాలను ఆత్మహత్య దిశగా నెట్టేస్తున్నారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రల వెనుక ఉన్నవారిపై సిబిసిఐడి ద్వారా దర్యాప్తు జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తప్పుడు కథనాలను బట్టబయలు చేస్తామని, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా నిలిచి ఈ దాడులను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభ వేడుకలు

రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా
తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తి, శ్రద్దల తో కొనసాగాలి.
జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .








**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :** మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు ,పట్టణాలలో మహిళలు , ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు . మహిళలు సాంప్రదాయంగా పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆటపాటలతో ఆడుతూ పూజిస్తారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతికి గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పి డి ఐ సి డి ఎస్ లలితకుమారి , రెవెన్యూ , సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాటరింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ

జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 22: (ప్రభాత సూర్య)** గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామని. క్యాటరింగ్ బిల్లులు మాత్రం ఆరు నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ విమర్శించారు, సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024 2025 విద్యా సంవత్సరం సంబంధించిన అప్పటి రేట్లకు అనుగుణంగా టెండర్లు దక్కించుకున్నారు, గత ఆగస్టు నెలలో కామన్ టైం టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లందరం తెల్లవారుజామున మూడు గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నాం,అదేవిధంగా ఈ ప్రభుత్వం నవంబర్ లో విద్యార్థులకు 40 డైట్ చార్జీలు మాత్రం పెంచింది దానికి అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచకపోవడంతో నానా అవస్థలకు గురవుతున్నామని అన్నారు,ఇలాగే మరి కొంతకాలం క్యాటరింగ్ వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తే ఆత్మహత్యలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు.2025-2026 విద్యా సంవత్సరంకు ప్రతి విద్యార్థికి 12 రూపాయలు మినిమం చార్జీలు క్యాట్రింగ్ వాళ్లకు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న ఆరు నెలల బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు,లేనిపక్షంలో దసరా సెలవులు తర్వాత స్కూల్ రీఓపెనింగ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా క్యాటరింగ్ వాళ్లంతా బంద్ చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.

## మర్రిగూడ: చేయూత పించన్ల పెంపునకు డిమాండ్



**మర్రిగూడ ప్రభాత సూర్య 22** మర్రిగూడ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో చేయూత పింఛనుదారుల సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు మేతరీ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు. సమావేశంలో పింఛనుదారులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వాన్ని వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగుల పింఛను రూ.6,000కి, వృద్ధులు, వితంతువులు, ఇతర పింఛనుదారుల పింఛన్లు రూ.4,000కి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛన్ల పెంపుతో నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

## శివన్నగూడెంలో అంగరంగ వైభవంగా దుర్గామాత ప్రతిష్ఠ



**మర్రిగూడ ప్రభాత సూర్య 22** శివన్నగూడెం గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. గ్రామస్తులు, యువకులు ఎంతో ఉత్సాహంతో కలసికట్టుగా ఏర్పాట్లు చేసి, మాతను అంగరంగ వైభవంగా నిలబెట్టారు. బాణసంచా, డప్పుల మోత, హారతులతో గ్రామమంతా ఉత్సవమయంగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాతను దర్శించుకున్నారు. మహిళలు సాంప్రదాయ వేషధారణలో పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి, శుభాకాంక్షలు పంచుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి శాంతి, సంపదలు కలుగాలని మాత గారి ఆశీస్సులు కోరారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది.

## త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు మద్దతు

న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్



**మర్రిగూడ, ప్రభాత సూర్య సెప్టెంబర్ 22** మర్రిగూడ మండల పరిధిలో త్రిబుల్ ఆర్ ప్రాజెక్ట్ కారణంగా భూములు కోల్పోతున్న ఒట్టిపల్లి, బట్లపల్లి రైతులను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి ఐలయ్య, బండ శ్రీశైలం కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్డుతో అనేక మంది రైతులు నష్టపోతున్నారని, వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని, భూములు పోతున్న రైతులకు భూమికి భూమి ఇచ్చేలా చూడాలని, ప్రతి కుటుంబానికి కనీసం ఒకరికి ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "మాకు రోడ్డు వద్దు మాభూమి మాకే కావాలి. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భూములు కాపాడుకుంటాం" అని రైతులు స్పష్టంగా ప్రకటించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పార్టీలకతీతంగా అందరూ మద్దతుగా నిలబడి పోరాటం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: ముంత అంజయ్య, ముంత యాదయ్య, తుప్పరి చెన్నయ్య, తుప్పరి లక్ష్మయ్య, పందుల అంజయ్య, సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, సల్వోజు రామలింగాచారి, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, ఏరుకొండ రాఘవేంద్ర, ఆయిల్ కృష్ణయ్య, సిరిసవాడ పాల్గొన్నారు ఎల్లయ్య, ఊరుపంక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు



**మునుగోడు సెప్టెంబర్ 22:(ప్రభాత సూర్య)** మునుగోడు మండల కేంద్రంలోని చేనేత కార్మికుల సోమవారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదు, ప్రభుత్వం వెంటనే కార్మికుల అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులు జమచేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చేనేత వృత్తి నడవక అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత భరోసా కార్మికునికి 18వేలు అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పతకాన్ని అమలు చేయాలని కోరుతున్నారు,ఈ కార్యక్రమంలో. చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్, పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు,పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము,మాజీ అధ్యక్షులు సింగం గిరి, సింగం వెంకటేశం,తదితరులు, పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా కొండాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పి.

సర్కిల్ కార్యాలయాన్ని ఆవరణ
లపరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, పరిశీలన
సంగారెడ్డిజిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 22-09-2025 నాడు కొండాపూర్ వలయాధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ , కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికాల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు. సర్కిల్ పరిదిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ.. ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. ముఖ్యంగా ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని సూచించడం జరిగింది. సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.

## అమ్మవారు ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూజారి సూరిబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీధర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు పాల్గొని భక్తులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, శ్రీకాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష బీభత్సంతో కోళ్ల ఫారంలో వేలాది కోళ్లు మృతి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాచకొండ రమేష్ బాబు కోళ్ల ఫారంలో భారీగా కురిసిన వర్షాలకు కోళ్ల ఫారం వేలాది కోళ్లు వరద బీభత్సంతో అందులోకి నీరు చేరడంతో మృత్యువాత పడ్డాయి.నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కురిసిన వర్షాలకు రోడ్లన్నీ జలమాయమై చిన్నచిన్న పెంకుటిల్లులోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## మంగళవారం నుంచి తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్

**హైదరాబాద్ :** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నుండి 26 వ తేదీ వరకు తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ జరగనుంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ లో ఎన్ఎస్ఎల్ లక్సీ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ ట్రోఫీని హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి వి కె రాజు ,ఖఉఎ అఖా అమన్దీప్ జోహ్లా క్రీడాకారులతో కలిసి లాంచ్ చేశారు

## భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దే




-విఐటీ అమరావతి ప్రొఫెసర్ ప్రభు కుమార్

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దేనని ప్రముఖ సెమికండక్టర్ నిపుణులు రిసోర్స్ పర్సన్ విఐటీ అమరావతి ప్రొఫెసర్ ప్రభు కుమార్ అన్నారు.ఖమ్మం జిల్లా రూరల్ మండలం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (ఆటోనమస్)లో పీసీబీ డిజైన్ ఎస్సెంటిల్స్ సిములేషన్ అండ్ టెస్టింగ్ అనే అంశం పై పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రభు కుమార్ విఐటీ అమరావతి మాట్లాడుతూ భవిష్యత్తు పూర్తిగా సెమికండక్టర్ల ఆధారంగానే ఉండనుందని అందులో పీసీబీ డిజైన్ కీలక భూమిక వహిస్తుందని అన్నారు. ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్ కి సంబంధించిన స్కీమాటిక్ క్రియేషన్ లేయౌట్ డిజైన్ సిమ్యులేషన్ టెస్టింగ్ వంటి ముఖ్య అంశాలను ఇండస్ట్రీ ప్రమాణాల ఆధారంగా హ్యాండ్స్-ఆన్ ఉండాలి అని అన్నారు.భవిష్యత్తు అంతా సెమికండక్టర్ దే అని ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాల్లో జరిగే అన్ని సాంకేతిక మార్పులలో సెమికండక్టర్లే కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిసిబి డిజైన్పై శిక్షణ పొందడం ద్వారా ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు అని సెమికండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాలలో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉంటుంది అని ముఖ్యంగా పిసిబి డిజైన్లో ప్రావీణ్యం సంపాదించడం ద్వారా ప్లేస్మెంట్లలో మంచి అవకాశాలు సాధించడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతలను ప్రాక్టికల్ డిజైన్ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తమ ప్రతిభను నిరూపించుకోవడంలో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్లో సెమికండక్టర్ కి పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ రంగంలో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధిస్తే అత్యుత్తమ కెరియర్ ని నిర్మించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎలక్ట్రానిక్స్ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్,ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ లో ఘనంగా మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు





**గండిపేట్, సూర్య ప్రతినిధి** అమ్మవారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని మైలార్దేవ్పల్లి డివిజన్ మార్కండేయ నగర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. సోమవారం నవరాత్రుల ప్రారంభోత్సవంలో భాగంగా కాలనీలో ప్రతిష్టించిన అమ్మవారికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉత్సవాలను ఇదే విధంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని కాలనీవాసులు చెప్పారు. నవరాత్రులలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో దీక్షలో ఉన్న భక్తులు కాలనీ పెద్ద మనుషులు కాలనీ యువకులు చిన్నారులు మహిళలు తతలు పాల్గొన్నారు

## 100 కోట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్

**రంగా రెడ్డి :** అబ్దుల్లాపూర్ మెట్టు లో 100 కోట్ల విలువైన లక్ష గజాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బ్యాంకు ఉద్యోగి సహా పలువురి పేర్ల పై అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమయాచారం. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ ద్వారా అబ్దుల్లాపూర్ మెట్టు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. బాటసింగారం రెవెన్యూ పరిధి 376 లో 223 ఎకరాల్లో శ్రీమిత్ర డెవలపర్స్ భారీ వెంచర్ నిర్మాణం జరిగింది. శ్రీమిత్ర డెవలపర్స్ ప్రజా ప్రయోజనార్థం వదిలివేసిన లక్ష గజాల భూమిని స్థానిక లీడర్లు మింగేసారు

## యాదగిరిగుట్ట 34 రోజుల హుండీ ఆదాయం రూ. 2 కోట్ల 83 వేలు

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు .ఆలయ ఈవో వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం...34 రోజుల హుండీ మొత్తం నగదు రూపేణా ? 2,00,83,825-00(రెండు కోట్ల ఎనభై మూడు వేల ఎనమిది వందల ఇరువై ఐదు రూపాయలు ) వచ్చింది.మిశ్రమ బంగారం: 65-500 గ్రాములు, మిశ్రమ వెండి: 2 కిలోలు 800 గ్రాములు వచ్చినట్లు వివరించారు.

## ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన మరియు రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని...

పీ ఏ సీ చైర్మన్
ఆరేకపూడి గాంధీ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని ,1. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన 2. రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే రెండు సరికొత్త పథకాలను ప్రారంభించింది అని .అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియజేశారు. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. 1.ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ.50,000/- ఆర్థిక సహాయం అందించబడుతుంది. రెండోది రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకం కింద ఫఖీ ర్,దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు అందించబడును. రెండు పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి వెబ్ సైట్ లో ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ: 19.09.2025 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 06.10.2025 అర్ధరాత్రి వరకు ఉండును అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. మోపెడ్లు / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి అర్హత ప్రమాణాలు: 1. దరఖాస్తుదారుడు ఫఖీర్ / దుదేకుల / దుర్బల ముస్లిం సమాజానికి చెందినవాడు అయి ఉండాలి. 2. చిరునామా రుజువుగా దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డ్ / ఆహార భద్రతా కార్డు (తప్పనిసరి) జతపరచాలి. 3. దరఖాస్తుదారుడి వయోపరిమితి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. (ఓటరు ఐడి / వయస్సు రుజువుగా ఆధార్ కార్డు) తప్పనిసరి 4. మోపెడ్లు / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి మంజూరు ఒక కుటుంబం / ఇంటి యజమానికి ఇవ్వబడుతుంది. 5. గత 5 సంవత్సరాలుగా నుండి ఆర్థిక సహాయం పొందనందుకు దరఖాస్తుదారుడి స్వీయ ప్రకటన. 6. ఎంపిక ప్రక్రియను జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ / జిల్లా స్థాయి స్క్రీనింగ్ మరియు ఎంపిక కమిటీ బీ వీ నేతృత్వంలోని జిల్లా కలెక్టర్. .7. సంబంధిత జిల్లాలో నమోదైన సంబంధిత సంఘం ద్వారా వ్యక్తి గుర్తింపు. 8. ఆర్థిక సహాయం మోపెడ్లు / సైకిళ్లు / ఇ-సైకిళ్ల రూపంలో%బ% ఒకేసారి గ్రాంట్గా విడుదల చేయబడుతుంది. 9. నకిలీలు లేవని నిర్ధారించుకోవడం డి డి ఎమ్ డబల్యు ఓ ల బాధ్యత. అన్ని అన్నారు.

## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :** ఎక్కెల్లి హిందు సమితి ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని భావాని మందిర్ రోడ్ లోని కో ఆపరేటివ్ సోసైటి ఆవరణలో భావానిమాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ముందుగా భావాన్నిమాత ఆలయం నుండి ఊరేగింపుగా తిసుకువచ్చి ప్రతిష్టించారు. ఆశ్వయుజ పౌర్ణమి నుండి విజయ దశమి వరకు దేవి నవరాత్రత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. భావాన్నిమాత మాల ధారదారులు 11 రోజుల పాటు రోజు కో ఆవతారణంలో రోజు కోక్క రూపంలో పూజలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న జహీరాబాద్ ప్రాంతంలో నియమ నిష్టలతో ప్రతిష్టించి 11,9,5 రోజుల పాటు ప్రతిష్టించి ఓక్కోక్క రూపంలో ఘనంగా పూజలు నిర్వహిస్తారు. జహీరాబాద్ ప్రాంతంలో ప్రతి ఇంట్లో భావాన్నిమాత విగ్రహన్ని, చిత్రపటాలను ఎర్పాటు చేసి నియమ నిష్టలతో పూజలు చేస్తారు. ఆనంతరం మహారాష్ట్రలోని తుల్జా భవాన్ని మాత ఆలయనికి గాని ఖాన్ జమాల్ పూర్ గ్రామంలో భావాన్నిమాత దర్శనం చేసుకకోనున్నట్లు భావాన్నిమాత మాలన దారులు వివరించారు.

## స్టేడియం కోసం స్థలం కేటాయించండి

### మంత్రి శ్రీహరిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం క్రిడల నిర్వహణ కు ఇరుకుగా మారిందని చల్ గల్ వాలంతరిలో 10 ఎకరాల స్థలం స్టేడియం కోసం కేటాయించాలని క్రీడలు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరిని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ వెళ్లిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి ఆఫీస్ కు వెళ్లి వినతిపత్రం అందజేశారు. జగిత్యాల పట్టణం నడి మధ్యలో ఉన్న వివేకానంద మినిస్టేడియం మధ్యలో ఇండోర్ స్టేడియం ఉండడంతో ఇరుకుగా మారిందన్నారు. జగిత్యాల జిల్లా కావడం తో నిర్వహిస్తున్న క్రిడలకు మైదానం సరిపోవడం లేదని పేర్కొన్నారు. చల్ గల్ వాలంతరిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే మినిస్టేడియం నిర్మాణం చేయిస్తే జగిత్యాల, రాయి కల్, కోరుట్ల, కథలాపూర్, ధర్మపురి ప్రాంతాల ప్రజలకు, క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. వాలంతరి కి చైర్మన్ ముఖ్యమంత్రి ఉండడం, అలాగే సి. ఎం సలహాదారులు వేం నరేంధర్ రెడ్డిని కూడా గతంలో కోరడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన విజ్ఞప్తి కి మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## త్వరలోనే ముత్యం పేట చక్కర ఫ్యాక్టరీ తెరుస్తాం

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**కోరుట్ల :** గత పాలకుల హాయంలో మూతపడ్డ ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని సాధ్యమైనంత త్వరలోతెరిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు.సోమవారం నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ ముత్యం పేట చక్కర ఫ్యాక్టరీని పున ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. త్వరితగతిన ఫ్యాక్టరీని పున ప్రారంభించాడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతంలో ఉన్న బకాయి 170 కోట్లను ప్రభుత్వం అన్నారు. చక్కెర ఫ్యాక్టరీల పరిశీలనకు ఈనెల 26న రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ తోపాటు ఉన్నతాధికారుల బృందం వస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. చక్కర ఫ్యాక్టరీలను పున ప్రారంభించడానికి రాష్ట్ర కమిటీ నేతృత్వంలో రైతులతో నేరుగా మాట్లాడడానికి రానున్న రోజుల్లో పంటను ఎలా సాగు చేయాలని అనుకూలమయ్యే పరిస్థితులను అధ్యయనం చేయడానికి ప్రణాళికల బృందం సభ్యులు వస్తున్నారని అన్నారు.దీనికి రైతులతోపాటు అన్ని పార్టీ లు కూడా సహకరించాలని సూచించారు. ఈ

# అక్టోబరులోపు అడ్డంకులు అధిగమించాలి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భూసేకరణ వేగవంతం చేసి రహదారుల పనులు వేగంగా జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అటవీ అనుమతులపై చర్చ సందర్భంగా 2002 నుంచి 2022 వరకు పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, అటవీ అనుమతులివ్వడం లేదని సీఎం దృష్టికి అటవీశాఖ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్‌కుమార్ తీసుకెళ్లారు. దీనిపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. "అప్పటి ఉల్లంఘనల అంశాలు ఇప్పుడెందుకు? దీనిపై వివరాలను సీఎస్ వెంటనే సమర్పించాలి. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని ఇస్తాం. కేంద్ర మంత్రులతోనూ మాట్లాడతా. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్యప్రాణుల చట్టం అమలు చేస్తున్నారు. పీసీసీఎఫ్ చొరవ చూపి అటవీ అనుమతుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలి. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను ఒకటిగా చూడాలి ప్రాంతీయ వలయ రహదారి(ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ నివృత్తి చేస్తున్నాం. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను ఒక్కటిగానే చూడాలి. వీటి పనులు ఏకకాలంలో జరిగేలా చూడాలి. ఉత్తర భాగానికి ఇచ్చిన జాతీయ రహదారి నంబరునే దక్షిణ భాగానికీ కేటాయించాలి. దక్షిణభాగం ఎలైన్‌మెంట్‌ను వెంటనే ఆమోదించాలి. గ్రీన్‌ఫీల్డ్ రహదారికి వెంటనే అనుమతులివ్వాలి ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి వెంటనే అనుమతులివ్వాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఈ రహదారిని నిర్మించాలని ఉంది. పీఎం గతిశక్తి లేదా మరో పథకంలోనైనా దీనికి అనుమతులివ్వాలి. ఈ రోడ్డుకు సమాంతరంగా రైలు మార్గం అడుగుతున్నాం. శంషాబాద్ విమానాశ్రయం- అమరావతి మధ్య రైలుమార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు లాభసాటిగా ఉంటుంది.

**రావిర్యాల-మన్ననూర్ ఎలివేటెడ్ కారిడార్‌కు...**

హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల-మన్ననూర్‌కు సంబంధించిన ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులివ్వాలి. హైదరాబాద్-మన్నెగూడ రహదారి మార్గంలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ కొత్త రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను అంగీకరించాలి. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ, జగిత్యాల-కరీంనగర్, మహబూబ్‌నగర్-మరికల్-దేవసుగూర్ రహదారుల భూసేకరణ, పరిహారానికి సంబంధించి వారంలోగా నివేదిక తయారుచేసి అడ్వొకేట్ జనరల్‌తో మాట్లాడాలి. వీటికి పరిహారం పంపిణీ విషయంలో ఆలస్యమవుతోంది.. కలెక్టర్లు ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి" అని సీఎం పేర్కొన్నారు. తమ కార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండెకరాల స్థలాన్ని కేటాయించాలని సీఎంను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వినయ్‌కుమార్ రజావత్, ఎన్‌హెచ్‌ఏఐ సభ్యుడు(ప్రాజెక్టు) అనిల్‌చౌదరి, మోర్త్ ప్రాంతీయాధికారి కృష్ణప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐ అధికారి శివశంకర్, ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, అటవీ పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మోర్త్, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు మంత్రి కోమటిరెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. దేశాభివృద్ధి, సమానత్వానికి కృషి చేసిన మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలను బంజారాహిల్స్ రోడ్ నం.12లోని అగ్రసేన్ కూడలిలో అఖిల భారత వైశ్య ఫెడరేషన్, తెలంగాణ అగర్వాల్ సమాజ్ సోమవారం సంయుక్తంగా నిర్వహించాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్‌కుమార్, మేయర్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, అఖిల భారత వైశ్య సమాఖ్య అధ్యక్షుడు గిరీశ్‌సంఘి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దక్కన్ సిమెంట్స్‌లో కార్మికుల ఆందోళన.. ఉద్రిక్తత



పాలకవీడు

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానీపురంలోని దక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఝార?ండ్ కార్మికులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఫ్యాక్టరీ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాలకవీడు ఎస్సై కోటేశ్ సిబ్బందితో వచ్చి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వాగ్వాదం చోటు చేసుకోగా.. కార్మికులు కర్రలు, రాళ్లతో పోలీసులపై దాడికి పాల్పడ్డారు. కర్మాగారం సీజీఎం నాగమల్లేశ్వరరావు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డీసీఎల్ మూడో గనిలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నియమితుడైన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వినోద్(45) ఆదివారం కార్మికుల కాలనీలోని తన గది వద్ద దుస్తులు ఉతికేందుకు వెళ్లి అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను మొదట ఫ్యాక్టరీలోని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందజేయాలని వినోద్‌ను నియమించిన ఏజెన్సీ వారితో తోటి కార్మికులు చర్చలు జరిపారు. అయితే వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 250 మంది కార్మికులు ఫ్యాక్టరీ వారు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా దాడికి పాల్పడటంతో ఎస్సై కోటేశ్, హోంగార్డు గోపి గాయపడ్డారు. పోలీసు వాహనం అద్దాలు, డీసీఎల్ సెక్యూరిటీ ఆఫీసు అద్దాలు ధ్వంసమయ్యాయి. కోదాడ రూరల్, మునగాల సీఐలు ప్రతాపలింగం, రామకృష్ణారెడ్డి, నేరేడుచర్ల, గరిడేపల్లి, మఠంపల్లి ఎస్సైలు రవీందర్, నరేష్, బాబు సిబ్బందితో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. విధ్వంస కారకులపై విచారణ చేపట్టారు.

# జల దిగ్బంధం... ట్రాఫిక్ చక్రబంధం

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ, వరంగల్, ముంబై, బెంగళూరు, కరీంనగర్ వెళ్లే మార్గాల్లో ఇళ్లకు, ఆఫీసులకు బయలుదేరిన వాహనదారులు ముందుకు కదల్లేక నానా అవస్థలు పడ్డారు. ప్రధానంగా అసెంబ్లీ నుంచి ఖైరతాబాద్, మెహిదీపట్నం నుంచి మాసాబ్ ట్యాంక్, ఎల్బీ నగర్ నుంచి మలక్‌పేట వరకు కేవలం కిలోమీటర్ ప్రయాణానికి గంటలకొద్దీ సమయం పట్టింది. రాత్రి 10 గంటల వరకు అత్యధికంగా బంజారాహిల్స్‌లో సుమారు 10.5 సెం.మీ. వర్షం కురవగా శ్రీనగర్ కాలనీలో 9.9 సెం.మీ., ఖైరతాబాద్‌లో 8.9 సెం.మీ. వర్షం కురిసింది. శ్రీనగర్, ఖైరతాబాద్, మైత్రివనం, యూసుఫ్‌గూడ, వనస్థలిపురం, హయత్‌నగర్, బహదూర్‌పురా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఇక నగరు శివారు ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి ఇంజాపూర్%-%తొర్రూర్ మార్గంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు వరదలో చిక్కుకున్నారు. మున్సిపల్ సిబ్బంది అతికష్టం మీద వారిని కాపాడారు. వరదలో కొట్టుకుపోయిన కారు కొద్ది దూరంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెకు తగిలి ఆగిపోయింది.

**సీఎం కాన్వాయ్‌కూ తప్పని ట్రాఫిక్ తిప్పలు..**

కుండపోత వర్షంతో రోడ్లన్నీ జలమయం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్ సైతం ట్రాఫిక్‌లో చిక్కుకొని నత్తనడకన ముందుకు సాగింది. సాయంత్రం 6:30 గంటలకు సీఎం సచివాలయం నుంచి జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి బయల్దేరగా ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వీవీ స్టాచ్యూ వద్దకు రాగానే ఖైరతాబాద్ కూడలిలో ట్రాఫిక్ స్తంభించింది. అక్కడి నుంచి ఖైరతాబాద్, కేసీపీ జంక్షన్, ఎర్రమంజిల్ తాజ్ కృష్ణా, వెంగళ్‌రావు పార్కు, ఎన్‌ఎఫ్‌సీఎల్ చౌరస్తా, పంజగుట్ట శ్మశానవాటిక, టీవీ 9 మీదుగా సాగర్ సొసైటీ, కేబీఆర్ పార్కు చౌరస్తా వరకు కాన్వాయ్ ముందుకు కదిలేందుకు చాలా



అమీర్‌పేటలో జలమయమైన ప్రధాన కూడలి



లక్డీకాపూల్‌లో స్తంభించిన ట్రాఫిక్

సమయం పట్టింది. సరిగ్గా 7:25 గంటలకు సీఎం కాన్వాయ్ కేబీఆర్ పార్కు చౌరస్తాలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. కేబీఆర్ పార్కు చౌరస్తా నుంచి జూబ్లీహిల్స్ చౌరస్తాకు వెళ్లేందుకు 20 నిమిషాలు పట్టింది. జూబ్లీహిల్స్ చౌరస్తా నుంచి సీఎం ఇంటికి వెళ్లకుండా కేబుల్ బ్రిడ్జి మీదుగా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు. సరిగ్గా 8 గంటలకు ఆయన మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్నారు. వాస్తవానికి సచివాలయం నుంచి సీఎం నేరుగా తన ఇంటికి వెళ్లేందుకు 13 నిమిషాల సమయం పడుతుంది.

**కేబీఆర్ పార్కు చౌరస్తాలో నిలిచిపోయిన సీఎం కాన్వాయ్**

కానీ సోమవారం సాయంత్రం ఆయన జూబ్లీహిల్స్ దాటడానికే గంటంపావు సమయం పట్టింది. అయితే తన కోసం వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దని.. తాను ట్రాఫిక్‌లో ఇరుక్కున్నా పరవాలేదని పోలీసులను ఆదేశించిన సీఎం రేవంత్.. గంటన్నరపాటు స్తంభించిన ట్రాఫిక్‌లోనే మెల్లగా ముందుకు కదిలారు.

**జిల్లాల్లోనూ జోరు వాన**

వరంగల్, ములుగు, సిద్దిపేట జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో సోమవారం పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చెల్పాక గ్రామంలో పొలం దున్నుతున్న రైతు ఊకే కృష్ణ (45) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందగా మరో రైతు పూనెం చిట్టిబాబు గాయపడ్డాడు. అలాగే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లి గ్రామంలో పొలంలో మిరప నారు వేస్తుండగా వర్షం కురుస్తోందని చెట్టు కింద నిలబడిన మొద్దు రాకేష్ (25)పై పిడుగుపడటంతో మృతిచెందాడు. వరంగల్ నగరంలోని వరంగల్ అండర్‌బ్రిడ్జి, భవాని నగర్%-%వికాస్‌నగర్ కూడలి, అంబేద్కర్ భవన్, హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ కూడలి, బస్‌స్టేషన్, కాకాజీ నగర్, హనుమకొండ, వరంగల్ చౌరస్తా ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలుపడ్డారు. సిద్దిపేట జిల్లా కొండపాకలో 8.5 సెం.మీ. వర్షం కురవగా కొమురవెల్లి మండల కేంద్రంలో 7.2, సిద్దిపేట పట్టణంలో 7.15 సెం.మీ. వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శాఖ కార్యాలయంపై పిడుగు పడటం సుమారు రూ. 10 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు.

## నాణ్యతా ప్రమాణాలు జాతీయ అవసరం




అమీర్‌పేట

నాణ్యతా ప్రమాణాలు పాటించడం జాతీయ అవసరంగా గుర్తించాలని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా-హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో 39వ వార్షిక సదస్సును సోమవారం హైదరాబాద్ అమీర్‌పేటలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ... నాణ్యత లేని ఉత్పత్తులు వినియోగదారులను అసంతృప్తికి గురిచేయడంతో పాటు ప్రపంచ మార్కెట్‌లో దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు, నీరు, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, సరస్సుల సంరక్షణ వంటి అంశాల విషయంలో నాణ్యతా ప్రమాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. దీనికి పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు తోడ్పాటు అందించాలని కోరారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా ఛైర్మన్ సీహెచ్ బాలకృష్ణారావు, కార్యదర్శి ఎ.దయానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించిన పలు సంస్థలకు మంత్రి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, టీజీఎస్ ఆర్టీసీ, థర్మోప్యాడ్స్, థర్మోకేబుల్స్, బయోకాన్, బయోలాజికల్ ఎవాన్స్ లిమిటెడ్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్స్, తోషిబా, ది.రామ్‌కో, కేసీపీ సిమెంట్స్, మిథాని, బీఈఎల్ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు.

సదస్సుకు ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలకు చెందిన వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరైనట్లు క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు.

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

భద్రాద్రి కొత్తగూడెం

ఛత్తీస్‌గఢ్%-%మహారాష్ట్ర సరిహద్దులోని అబూజ్‌మడ్ అడవుల్లో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణరెడ్డి (67) అలియాస్ కోసా, కట్టా రామచంద్రారెడ్డి (63) అలియాస్ వికల్ప్ మృతి చెందారు. ఈ ఘటనపై నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గుడియా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మహారాష్ట్రకు సమీప సరిహద్దులో ముస్‌ఫర్షి దగ్గరున్న దట్టమైన అడవుల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారనే సమాచారం శుక్రవారమే పోలీసులకు అందిందని, దీంతో భద్రతాదళాలు మావోలు తలదాచుకున్న ప్రదేశాన్ని రెండు వైపుల నుంచి చుట్టుముడుతూ ముందుకు వెళ్లాయన్నారు. సోమవారం ఉదయం ఇరువర్గాల మధ్య కాల్పులు జరగ్గా, కడారి సత్యనారాయణరెడ్డి, కట్టా రామచంద్రారెడ్డి చనిపోయినట్టుగా గుర్తించామని వివరించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47, ఒక ఇన్సాస్, ఒక బీఎల్‌జీ, పేలుడు పదార్థాలతోపాటు మావోయిస్టుల వ్యక్తిగత సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వాన్ని పద్ధతి ప్రకారం భద్రతా దళాలు తుదముట్టిస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రెడ్ టెర్రర్‌కు రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు.

**ఇద్దరూ ఇద్దరే..**

21వ ఆవిర్భావ వేడుకలు మొదలైన రెండో రోజే మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలను కోల్పోయింది. అందులో ఒకరైన కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా స్వస్థలం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె. సత్యనారాయణరెడ్డి తండ్రి కిష్టారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. తల్లి అన్నమ్మ గృహిణి. సోదరుడు కరుణాకర్‌రెడ్డి రిటైర్డ్ ఎంఈవో. 1980 దశకంలో అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో చేరిన సత్యనారాయణరెడ్డి 45 ఏళ్లుగా ఇంటి ముఖం చూడలేదు. ఆయన తండ్రి కిష్టారెడ్డి 2013 జూన్ 8న మరణించాడు.

తల్లి అన్నమ్మ 2012 నవంబర్ 14న గోపాల్‌రావుపల్లెలో అనారోగ్యంతో మృతిచెందారు. సత్యనారాయణరెడ్డి సిరిసిల్లలో ప్రాథమికవిద్య అభ్యసించి పెద్దపల్లి ఐటీఐలో చదువుకున్నారు. అక్కడే బసంత్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగంలో చేరిన సత్యనారాయణరెడ్డి కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారు. ఈ క్రమంలో సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజర్ హత్యకు గురికాగా.. ఆ కేసులో సత్యనారాయణరెడ్డి జైలుకు వెళ్లాడు. జైలు నుంచి వచ్చాక అప్పటి సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస)లో చురుకైన నాయకుడిగా పనిచేస్తూ పీపుల్స్‌వార్‌లో చేరారు. చనిపోయే వరకూ కేంద్ర కమిటీ సభ్యుడి హోదాలో సెంట్రల్ రీజినల్ బ్యూరో ఇన్‌చార్జ్ బాధ్యతలు చూస్తున్నారు. పార్టీ వ్యూహకర్తల్లో కీలకమైన వ్యక్తిగా ఉన్నారు. దండకారణ్యంలో విప్లవ పోరాటానికి పునాదులు వేసిన వారిలో సత్యనారాయణరెడ్డి ఒకరు. అతని తలపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు రూ.3 కోట్ల రివార్డును ప్రకటించాయి.

**కట్టా రామచంద్రారెడ్డి :**

మరో కేంద్ర కమిటీ సభ్యుడు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజుదాదా, అలియాస్ వికల్ప్‌కు గుడ్సా ఉసెండీ అనే పేరు కూడా ఉంది. ఈ పేరుతో అనేక దాడుల్లో ఆయన పాల్గొన్నారు. పీపుల్స్‌వార్ పార్టీకి సంబంధించి ఆర్‌కే పేరు ఎంత పాపులరో, ఛత్తీసగఢ్‌లో గుడ్సా ఉసెండీ అనే పేరుకు అంత ప్రాముఖ్యత ఉంది. ఛత్తీస్‌గఢ్ నుంచి హిడ్మా నూతన నేతగా ఎదిగే వరకు దళాల్లోకి కొత్తగా వచ్చిన సభ్యులు గుడ్సా ఉసెండీ పేరు పెట్టుకునేందుకే ఆసక్తి చూపించేవారు. పదవ తరగగతి వరకు కోహెడలోని ప్రభుత్వ పాఠశాలలో చదివారు. టీటీసీ పూర్తి అయిన తర్వాత కరీంనగర్ జిల్లా కాటారం మండలం పెంచికలపేట గ్రామంలో ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. ఆ ప్రాంతంలో పీపుల్స్‌వార్ ప్రభావం ఎక్కువగా ఉండేది. తర్వాత బదిలీపై కోహెడ మండలం వరికొలుకు వచ్చారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే పీపుల్స్ వార్ సిద్ధాంతాలకు ఆకర్షితుయ్యాడు. అప్పటికే శాంతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రభుత్వ టీచర్ ఉద్యోగానికి లాంగ్ లీవ్ పెట్టి ఎల్‌ఎల్‌బీ చేసేందుకు ఔరంగబాద్‌కు వెళ్లాడు. అక్కడి నుంచే 1989 సంవత్సరంలో భార్య శాంతితో కలసి పీపుల్స్‌వార్‌లో చేరేందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 12 సంవత్సరాల క్రితం రాయ్‌పూర్‌లో భార్య శాంతి, పిల్లలతో సహా లొంగిపోయారు. వీరు ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. మూడున్నర దశాబ్దాలుగా పీపుల్స్‌వార్, మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో రామచంద్రారెడ్డి పని చేశారు. ఇతనిపై 40 లక్షల రివార్డు ఉంది. కూతురి వివాహానికి సైతం రాలేదు.

**డీజీపీ చెప్పినట్టుగానే..**

మావోయిస్టు పార్టీ చీఫ్ నంబాళ కేశవరావు ఎన్‌కౌంటర్ 2025 మే 21న జరిగింది. ఈ సమయంలో ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్ మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీలో అగ్రనేతలంతా తమ రాడార్‌లో ఉన్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఆపరేషన్లు చేపడుతున్నామని, అలాంటి ఓ ఆపరేషన్‌లో నంబాల ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే గత మే నుంచి వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో ఆ పార్టీకి చెందిన అగ్రనేతలు చనిపోతున్నారు.

%-% జూన్‌లో తెంటు లక్ష్మీనరసింహాచలం అలియాస్ సుధాకర్, జూలైలో గాజర్ల ఉదయ్ అలియాస్ గణేశ్ చనిపోయారు.

%-% సెప్టెంబరులో అయితే కోలుకోలేని దెబ్బ పడింది. ఒకే నెలలో మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్, పర్వేశ్ అలియాస్ సహదేవ్, కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మొత్తం నలుగురు చనిపోయారు.

%-% అంతకుముందు ఏప్రిల్‌లో ప్రయాగ్‌మాంఝీ, జనవరిలో చలపతి మరణించారు.

%-% మరో కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాత లొంగిపోగా, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ పార్టీ లైన్‌తో విభేదించిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# వస్త్రం.. వ్యర్థం కారాదు

మనదేశంలో దుస్తుల వినియోగంతోపాటు.. వ్యర్థాలూ పెరిగిపోయాయి. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్టీఈపీ) నివేదిక ప్రకారం.. ప్రపంచ వాణిజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వస్త్ర పరిశ్రమ కాలుష్యకారక పరిశ్రమల్లోనూ ఒకటిగానూ ఎదిగింది! ఏటా ప్రపంచ వ్యాప్తంగా 9.2 కోట్ల టన్నుల టెక్స్‌టైల్ వ్యర్థాలు పోగుపడుతున్నాయి. వీటిలో కేవలం 12%–%15 శాతం మాత్రమే రీసైక్లింగ్‌కు వెళ్తున్నాయి. వాటిలో కూడా ఒక శాతమే కొత్త దుస్తులుగా రీసైకిల్ అవుతున్నాయి. మనదేశంలోనూ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.

**ఓ 15%-%20 ఏళ్ల కిందటి మాట...**

ఒక కుటుంబం సంక్రాంతి లేదా దసరాకి కొత్త బట్టలు కొనేవారు లేదా కుట్టించుకునేవారు. మళ్లీ కొత్త బట్టలు అంటే పుట్టినరోజుకే. వాటిని కూడా ఎంతో అపురూపంగా వాడేవారు.

**కానీ ఇప్పుడు...**

ప్రతి పండుగకూ షాపింగ్. వారాంతాల్లో షాపింగ్. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటివి బిగ్ సేల్ పెడితే షాపింగ్. బోరు కొడితే షాపింగ్. ఫాస్ట్ ఫ్యాషన్, అల్ట్రా ఫాస్ట్ ఫ్యాషన్ వంటి ధోరణుల వల్ల.. తక్కువ ధరలో లేటెస్ట్ ఫ్యాషన్లు, వాటి నకళ్లు ఉన్న దుస్తులు మార్కెట్లోకి వెల్లువెత్తుతున్నాయి. సహజంగానే ఇవి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. సమస్య కొనడంతోకాదు.. ఎక్కువగా కొనడం, ఎక్కువ కాలం వాటిని వాడకపోవడం వల్ల వస్తోంది!

**వస్త్ర వ్యర్థాలు**

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్టీఈపీ) అధ్యయనం ప్రకారం.. దేశంలో పొడి మునిసిపల్ ఘన వ్యర్థాల్లో ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాల తరవాత మూడో స్థానాన్ని ఆక్రమించింది టెక్స్‌టైల్ రంగమే. ఏటా దీని ద్వారా ఉత్పత్తవుతున్న వ్యర్థాలు సుమారు 7,800 కిలో టన్నులు. ప్రపంచ కర్బన ఉద్గారాల్లో ఫ్యాషన్ ఉత్పత్తుల వాటా దాదాపు 10 శాతం. యూరోపియన్ యూనియన్ మొత్తం ఉద్గారాల కంటే ఇది ఎక్కువ.
మనదేశంలో సగటున ఒక వ్యక్తి వల్ల ఏటా 5 కిలోల వస్త్ర వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి.

**కాటన్ టీషర్టు.. జీన్స్ ప్యాంటు**

ఒక కాటన్ టీ షర్ట్ మన ఒంటిమీదకు రావాలంటే.. సుమారు 2,700 లీటర్ల నీరు ఖర్చవుతుంది. అంటే సగటు మనిషి సుమారు 90 సార్లు స్నానం చేయొచ్చన్నమాట. ఒక జీన్స్ ప్యాంట్ తయారీకి 7,600 లీటర్ల నీళ్లు కావాలి.

**4.5 కోట్ల మంది**

దేశంలో టెక్స్‌టైల్ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నవారు సుమారు 4.5 కోట్లమంది. పరోక్షంగా మరో 10 కోట్లకు పైగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగ వాటా 2.3 శాతం.

**వినిమయం తర్వాతే ఎక్కువ**

ఫ్యాషన్ రంగంలో వినూత్న ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు పనిచేసే 'ఫ్యాషన్ ఫర్ గుడ్' 2022 నివేదిక ప్రకారం.. టెక్స్‌టైల్ వ్యర్థాలు 3 రకాలు.
తయారీ సమయంలో వచ్చేది 42%
వినిమయం తరవాత వచ్చేది 51%
దిగుమతులు7%

**రీసైక్లింగ్ తక్కువే**

ప్రస్తుతం మనదేశంలోని టెక్స్‌టైల్ వ్యర్థాల్లో 59 శాతం పునర్వినియోగం, రీసైక్లింగ్ వంటి ప్రక్రియల ద్వారా మళ్లీ పరిశ్రమకు చేరుతున్నాయి. ఇందులో 34 శాతాన్ని మరమ్మతులు చేసి, కొత్త ఉత్పత్తులుగా మారుస్తున్నారు. కేవలం 25 శాతమే దారాలుగా రీసైకిల్ అవుతోంది. మిగతా 41 శాతంలో.. 5 శాతాన్ని ఇటుక బట్టీలు, బాయిలర్లలో కాల్చేందుకు వినియోగిస్తున్నారు. 17 శాతం వ్యర్థాల్లో చేరుతోంది. 19 శాతం.. తక్కువ విలువ, నాణ్యత గల వస్తువులుగా రూపాంతరం చెందుతోంది.

**'మ్యాన్ మేడ్' ప్రమాదకరం**

టెక్స్‌టైల్ ఫైబర్లు రెండు రకాలు. ఒకటి.. సిల్కు, కాటన్ వంటి సహజ ఫైబర్లు, రెండోది పాలిస్టర్, నైలాన్ వంటి మ్యాన్ మేడ్ ఫైబర్లు (ఎమ్ఎమ్ఎఫ్). ఇంటర్నేషనల్ కాటన్ అడ్వైజరీ కమిటీ (ఐసీఏసీ) నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 100లో 72 పాళ్లు ఎమ్ఎమ్ఎఫ్‌లే. వీటి ఉత్పత్తిలో చైనా, భారత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మన్నికబీ మరకలు, ముడతలు పడకుండా ఉండటం, తయారీ వేగంగా, తక్కువ ధరతో చేయడం వంటి కారణాల వల్ల సింథటిక్ ఫైబర్ల వాడకం పెరుగుతోంది. కానీ ఇవి పర్యావరణానికి మంచివి కావు. మైక్రోప్లాస్టిక్స్‌ను విడుదల చేస్తాయి. దుస్తుల తయారీలో డైయింగ్ ప్రక్రియ, రంగురంగుల దుస్తుల నుంచి వచ్చే రసాయనాలు.. కాలుష్యానికి కారణమవుతాయి.

**ఏం చేయొచ్చు**

దుస్తులు కొనేటప్పుడు.. ముఖ్యంగా పండుగ సీజన్లో ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. ఎక్కువ కొనేసి తక్కువసార్లు వాడేసి పారేయకండి.
పాతవీ, చిరిగిపోయిన దుస్తులతో పాత సామాన్లు కొనొచ్చు. లేదంటే ఇంట్లోని పనివాళ్లకు లేదా చుట్టుపక్కల పేదలకు లేదా వాటిని సేకరించే ఎన్జీఓలకు ఇవ్వొచ్చు. వాడేసిన, చిరిగిపోయిన జీన్స్ ప్యాంట్లు, టీషర్టులతో ఇంట్లోకి బొమ్మల్లాంటి రకరకాల అలంకరణ వస్తువులు తయారుచేయవచ్చు. యూట్యూబ్, సోషల్ మీడియాలో ఇలాంటి విభిన్న డిజైన్లకు సంబంధించి బోలెడన్ని వీడియోలు ఉంటాయి. వాటిని చూసి సరికొత్త వస్తువులు రూపొందించవచ్చు.
చెప్పాలంటే.. ఇలా విభిన్నంగా వాడకాన్ని చెప్పేవి కూడా సరికొత్త వ్యాపార ఆలోచనలే. వీటితోనూ డబ్బు సంపాదించవచ్చు.

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది.
బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం



కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహిం చారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి.
ఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, 'ఇండియా' కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.

# ఢాకాలో డెంగ్యూ దడ.. ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు

ఢాకా: బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యా ప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది. దేశంలో డెంగ్యూ కారణంగా ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాల సంఖ్య నమోదైంది. దీర్ఘకాలిక రుతుపవన పరిస్థితులు, దోమల విజృంభణ కారణంగా డెంగ్యూ వ్యాప్తి మరింత తీవ్రమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూను తరిమికొట్టవచ్చని వారు సూచిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో డెంగ్యూ కారణంగా గడచిన 24 గంటల్లో 12 మంది మృతిచెందారు. రాజధాని ఢాకాలో కొత్తగా 700 కేసులు నమోదయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 179 డెంగ్యూ బారిన పడి మృతిచెందగా, 42 వేల మంది డెంగ్యూ బారిన పడ్డారని పేర్కొంది. అధిక సంఖ్యలో పిల్లలు డెంగ్యూ బారినపడి ఆస్పత్రులకు వస్తున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. బాధితులలో చాలామంది అధిక జ్వరం, దద్దుర్లు, తీవ్రమైన నిర్జలీకరణతో బాధపడుతున్నారు. ఇటువంటి సందర్భాల్లో నిర్లక్ష్యం తగదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్



ఎబిఎం అబ్దుల్లా తెలిపారు. 2023లో దేశంలో డెంగ్యూ కారణంగా రెండువేల మంది మరణించారు. మూడు లక్షల21వేల మందికి పైగా జనం వ్యాధి బారిన పడ్డారు. డెంగ్యూ వైరస్ సాధారణంగా మధ్య , దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు, పసిఫిక్ దీవులతో సహా ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. డెంగ్యూ జ్వరం లక్షణాలు దోమ కాటు తర్వాత నాలుగు నుండి 10 రోజుల తర్వాత కనిపిస్తాయి. దోమ కాటు బారినపడకుండా ఉండటమే డెంగ్యూ నివారణకు ఉత్తమమార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

దిల్లీ

జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ విడుదల చేశారు. నేటినుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైందని పేర్కొన్నారు. "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. ఆర్థిక వృద్ధితోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయి. ప్రతి రాష్ట్రం పురోగతిని వేగవంతం చేస్తాయి. శ్లాబుల తగ్గింపు వంటి సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ సరళీకృతం, వ్యాపార నిర్వహణ సులభతరం కానున్నాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "కొన్నేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఆదాయపు పన్నును రూ.12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణలతో ఈ ఒక్క ఏడాదే ప్రజలకు రూ.2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరి. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయి. స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దుకాణదారులకు నా విజ్ఞప్తి. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి. పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి" అని ప్రధాని మోదీ

**ఈశాన్య రాష్ట్రాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: మోదీ**

ఈటానగర్, అగర్తల: కష్టంగా ఉన్న ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు ఉన్న సహజ సిద్ధమైన అలవాటని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆ పార్టీకి ఉన్న ఈ అలవాటు ఈశాన్య రాష్ట్రాలకు గణనీయంగా హాని కలిగించిందని ఆయన అన్నారు. మోదీ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌లో రూ.5,125.37 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈటానగర్‌లోని ఇందిరాగాంధీ పార్కు నుంచి ఆయన వర్చువల్ పద్ధతిలో షి యోమి జిల్లాలో రెండు భారీ జల విద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్‌లో ఒక కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రులు ప్రారంభమైన నాడే జీఎస్టీ సంస్కరణలు అమలు కావడాన్ని "డబుల్ బొనాంజా"గా అభివర్ణించారు. ఈశాన్య ప్రాంతాల్ని దిల్లీలో కూర్చొని అభివృద్ధి చేయడం సాధ్యం కాదని తనకు తెలుసుననీ, అందుకే తాను 70 సార్లు ఈ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించడంతోపాటు తన మంత్రుల్ని, అధికారుల్ని పలుమార్లు పంపానని ప్రధాని పేర్కొన్నారు.

**త్రిపురేశ్వరీ ఆలయంలో మోదీ పూజలు**

కేంద్రం ప్రవేశపెట్టిన తీర్థస్థానాల పునరుద్ధరణ, ఆధ్యాత్మికత పెంపుదల (ప్రసాద్) కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పరచిన త్రిపురేశ్వరీ ఆలయాన్ని మోదీ సోమవారం ప్రారంభించారు. ఐదు శతాబ్దాల క్రితం ధాన్య మాణిక్య మహారాజు నిర్మించిన ఈ ఆలయం దేశంలోని 51 శక్తి పీఠాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని రూ.52 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశారు.

## రష్యా 'ఎస్-400'.. వచ్చే ఏడాదికి డెలివరీ పూర్తి!



భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఒప్పందం ప్రకారం 2026 నాటికి భారత్‌కు ఎస్–400 క్షిపణి వ్యవస్థల డెలివరీని రష్యా పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. రక్షణ వర్గాలను ఉటంకిస్తూ రష్యన్ మీడియాలో ఈమేరకు కథనం వెలువడింది. 5.43 బిలియన్ డాలర్ల వ్యయంతో అయిదు 'ఎస్–400' క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు 2018లో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటివరకు నాలుగు వ్యవస్థలను భారత్‌కు అప్పగించిందని, మరో వ్యవస్థను వచ్చే ఏడాదికల్లా డెలివరీ చేయనున్నట్లు కథనం పేర్కొంది. "భారత్‌కు అయిదు ఎస్–400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను సరఫరా చేసే ఒప్పందాన్ని రష్యా 2026లో పూర్తి చేయనుంది. వీటిలో నాలుగు వ్యవస్థలను ఇప్పటికే డెలివరీ చేసింది. అయిదో వ్యవస్థను వచ్చే ఏడాది అప్పగించనుంది" అని రక్షణ వర్గాలను ఉటంకిస్తూ 'టాస్' వార్తాసంస్థ పేర్కొంది. అయితే, ఈ సంఖ్యపై భారత్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. రష్యా నుంచి ఎస్–400 కొనుగోలుపై అగ్రరాజ్యం నుంచి ఒత్తిడి ఎదురైనా భారత్ వెనకడుగేయలేదు. ఈ ఒప్పందం కాట్సా ఆంక్షలకు దారితీయొచ్చని 2021లో నాటి అమెరికా రక్షణశాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ హెచ్చరించారు.

**ఎస్-400 ముందు పాక్ అస్త్రాలు తుస్**

ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ అత్యాధునిక ఆయుధ వ్యవస్థ సమర్థంగా పనిచేసింది. పాకిస్థాన్‌కు చెందిన లక్ష్యాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల అవతల నుంచే ధ్వంసం చేసినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా నుంచి మరిన్ని క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు ఆసక్తిగా ఉన్నామని రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేఠ్ ఇటీవల ఆ దేశ పర్యటన సందర్భంగా పేర్కొన్నారు. మరింత శక్తిమంతమైన 'ఎస్–500' క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసే అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## ట్రంప్ ఎన్నడూ ప్రధాని మోదీని వ్యతిరేకించలేదు

న్యూఢిల్లీ

ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ లాంటి ప్రపంచ అగ్రనేతలతో వ్యక్తిగత స్నేహం ఉందని, అందుకే ప్రధానిమోదీకి అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉందని నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికార యంత్రాంగం భారత్‌పై భారీ వాణిజ్య సుంకాలను విధించినప్పటికీ, భారత్–అమెరికా సంబంధాలలో ఎటువంటి విఘాతం ఏర్పడబోదని ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌ల స్నేహాన్ని ఉదహరిస్తూ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తన తొలి బహిరంగా సమావేశంలో పేర్కొన్నారు. భారతదేశంపై అమెరికా 50 శాతం సుంకం విధించినప్పటికీ ట్రంప్ .. మోదీ తనకు గొప్ప స్నేహితుడని చెబుతూనే ఉన్నారని, ట్రంప్ ఎన్నడూ తాను మోదీని వ్యతిరేకిస్తున్నానని చెప్పలేదని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మోదీకి ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మంచి స్నేహితులేనని అందుకే ఆయన(మోదీ) అసాధ్యాలను సుసాధ్యం చేయగలరన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాల ఆధారంగా రూపొందించిన నాలుగు పుస్తకాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. సందర్భంగా ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సమస్యల పట్ల మోదీ వైఖరిని చాలా లోతుగా ఉంటుందని, ప్రజల మనోభావాలను విస్మరించని నేత ప్రధాని మోదీ అని, ఆయన ?ప్రసంగాలు ఎంతో అర్థవంతమైనవని అన్నారు. ప్రపంచ శక్తిగా ఎదగాలనే మన ఆకాంక్ష ఆధిపత్యం ద్వారా సాధ్యంకాదని, ప్రపంచ సంక్షేమం అనే ఆలోచన ద్వారా సమకూరుతుందని భారతదేశం నిరూపించిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ మన అతిపెద్ద సమస్య..ఇతర దేశాలపై ఆధారపడటమేనన్నారు. ప్రధాని మోదీ కూడా ఇదే విషయాన్ని చెప్పారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దార్శనికత, లక్ష్యాన్ని ప్రధాని మోదీ కలిగివుండి, ఆ దిశగా దేశాన్ని నడిపిస్తున్నారన్నారు.




## 'నటుడిగా ప్రాణం పోసిన సినిమా': మెగాస్టార్ చిరంజీవి ట్వీట్

సినీ రంగంలో స్టార్ అనే హోదా చాలామందికి వస్తుంది. కానీ ఆ గుర్తింపును కెరీర్ మొత్తం కొనసాగించాలంటే అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇక ఇండస్ట్రీలో మెగాస్టార్ అనిపించుకునే అదృష్టం కొందరికే ఉంటుంది. మన తెలుగు సినీరంగంలో అలాంటి ఘనత సొంతం చేసుకున్న హీరో ఆయనొక్కరే. మన టాలీవుడ్‌లో ఇప్పటికీ.. ఎప్పటికీ ఆయనే మెగాస్టార్. ఆయనే మన కొణిదెల శివ శంకర వరప్రసాద్ అలియాస్ చిరంజీవి. చిరంజీవి తన కెరీర్ మొదలుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 22 సెప్టెంబర్ 1978న ప్రాణం ఖరీదు ?అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యానని ట్వీట్ చేశారు. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ ముందు మెగాస్టార్‌గా నిలబెట్టిందన్నారు. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని పోస్ట్ చేశారు. చిరంజీవి తన ట్వీట్‌లో రాస్తూ..'22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనబడే నేను.. ప్రాణం ఖరీదు.. చిత్రం ద్వారా 'చిరంజీవిగా' మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా , ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్ధమైన మీ ప్రేమే కారణం. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావీ కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

# ప్రేమలో ఉన్నందుకు తగిన శాస్తి.. హీరోయిన్ ఆవేదన




రామ్ గోపాల్ వర్మ తీసిన 'వంగవీటి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన నైనా గంగూలీ.. తర్వాత కూడా ఆర్జీవీ తీసిన 'డేంజరస్' అనే మూవీలో నటించింది. వీటితో పాటు జోహార్, మళ్లీ మొదలైంది, తగ్గేదే లే తదితర చిత్రాలతోనూ అలరించింది. గతేడాది ఈమె కన్నడలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే తన బాయ్ ఫ్రెండ్ తనని వేధిస్తున్నాడని చెప్పి ఇన్ స్టాలో ఈమె పోస్ట్ పెట్టింది. అయితే ఎవరు ఏంటి అనేది మాత్రం బయటపెట్టలేదు. 'నా వ్యక్తిగత విషయాలు కొన్ని మీకు చెప్పే టైమ్ వచ్చింది. గత మూడేళ్లుగా నేను ఎక్కడా పనిచేయలేదు. దానికి ఓ కారణముంది. కానీ ఇప్పుడు అదెందుకో చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. కోల్‌కతాకి చెందిన కొరియోగ్రాఫర్‌తో గత కొన్నేళ్ల నుంచి నేను రిలేషన్‌లో ఉన్నాను. కానీ ప్రేమలో ఉన్నందుకు నాకు తగిన శాస్తి జరిగింది. ప్రతిరోజూ శారీరకంగా, మానసికంగా టార్చర్ అనుభవిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అతడి ప్రియుడు త్వరలోనే బయటపెడతాను' అని నైనా గంగూలీ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. కోల్‌కతాలో పుట్టిన నైనా.. మోడలింగ్ చేసింది. అలా రాంగోపాల్ వర్మ దృష్టిలో పడింది. హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. మరి రిలేషన్?లో ఉండటం వల్ల మూవీస్ చేయకపోవడం, ప్రియుడు వేధింపులు చూస్తుంటే విషయం ఏదో పెద్దగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఆ కొరియోగ్రాఫర్ ఎవరో ఏంటో నైనా చెప్తే అసలు విషయం ఏంటనేది క్లారిటీ రావొచ్చు.

# 'బ్రహ్మానందం' పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. 'జంబర్ గింబర్ లాలా' లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన 'వెంకీ' సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో 'జంబర్ గింబర్ లాలా' అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




# పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..

## ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ "ఓజీ" థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్పా" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, "ఓజీ" చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.

ప్రస్తుతం "ఓజీ" ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ "ఓజీ" ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా "ఓజీ" గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ%ౠ% పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.